# సంధి లేదు

## [కథానిక]

శ్రీ తెన్నేటి సూరి

౧

డేరాల్లో చోటులేక, సిపాయిలంతా గొంగళ్లు ముసుకు పెట్టుకొని, ఆ గొడ్డు చలిలో, ఆరుబయటే, వాటిచుట్టూ పడుకున్నారు. చలికి, యెలుగ్గొడ్డులా, మూలుగుతున్నారు. ఆ పలుగురాళ్ళలో నిద్ర పట్టక, ఇనపముళ్ళ అంపశయ్యల మీద పడుకున్నట్టు, గిజాటుగా యిటూ అటూ మెసులుతున్నారు.

సన్నీలు తొడిగిన తుపాకులు ఓదానికొకటి సంతరించి, సేనావారమంతా చెరుకు తోటలా నిలబెట్టున్నెయ్. ఆ చెరకు తోటకు మధ్యగా, నైజాం సిపాయిలు, యేదు బందుల్లా పొర్లాడుతున్నారు,

అంత బలగాన్ని పెట్టుకుని మోతేమీం ఈ అరణ్యంలో, అక్కడ మకా మెందుకు బెట్టాడో సిపాయి లెవ్వరికీ తెలియదు. నెలరోజులుగా, వాళ్లంతా, అక్కడ పడగాపులు బడి వస్తున్నారు. చుట్టూవున్న వూళ్లప్రజలంతా నైజాంమీద కత్తికట్టి వీర విహారం చేస్తున్నారు. అంచేత, తిండి తిప్పలూ కూడా, సరీగా సరఫరా గాక, ఆర్థాకలితో కూడా మాడి చావవలసొస్తోంది.

తక్కిన క్యాంపుల్లో సిపాయిలంతా, ఊళ్లమీదబడి, హాయిగా దోచుకుతింటున్నారు. ఏటపోతుల్ని, మందలకి మందలకు కోసుకుతిని, తెగ బలుస్తున్నారు. కనపడ్డ ఆడదాన్నల్లా చెరిచి, కుషీగా తిరుగుతున్నారు.

ఈదిక్కుమాలిన మోతేమీం, ఊరు పల్లెలేని ఈ నట్టడవి మధ్యంలో, పగలే చిరుతపుల్లు తారాడుతున్న యీ కొండల్లో ప్రాణాలెందుకు తీస్తున్నాడో · తెలీక, తికమక పడుతున్నారు. అక్కడున్నందాకా అట్టాచావాలో · అంతూపంతూకూడా లేకుండావుంది.

'మద్ర్' అన్న ఒకమాట, ఆ సైన్యంలో, మధ్యమధ్య, దూదిమేటిలోపడ్డ నిప్పురవ్వలా, గుసగుసా వ్యాపించి, మళ్లీ స్థానం తటికదే చల్లారి పోతూవుంటుంది. దాని అర్థమేమిటో మాత్రం అందులో ఎవ్వడికీ తిన్నగా తెలియదు. తెలిసినా రెండో వాడితో చెప్పడు. కాని, ఆమాట సేనావారంలో చలిగుబుల్లా జిమ్ముమంటూ వ్యాపించగానే, భయంభయంగా బిక్కుబిక్కుమని దించుకుపోయి, అంతా గజగజలాడుతారు.

ఉండుండి, అప్పుడప్పుడు, 'పహారా హుషార్'! అన్న కేకలుతప్ప, సేనావా

రమంతా, నచ్చిపడుతున్నట్టు నిశ్శబ్దంగా వుంది.

మోతేమియాంకి మాత్రం నిద్రపట్టడంలేదు. అతను, తనడేరాముందు జ్వాలలుగా మండుతున్న నెగడులోకి చూస్తూ ఏదో దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు. అప్పుడప్పుడు దూరదర్శినిలోనుంచి అరణ్యమధ్యలో దూరానవున్న, ఒక పెద్ద కొండవేపు, చూస్తున్నాడు. అందులో చీకటితప్ప మరేమీ కనుపించటంలేదు.

నల్లగొండ జిల్లాలో నట్టడవిలో వుంది ఆ పర్వతం అమావాశ్యరాత్రేమో అంధకారమావలిస్తూ అరణ్యమంతా 'జిమ్మ్'మంటోంది చెవులు చింపుకు పోయేలా, కీచుమంటూ ఈలకోళ్లుకుస్తూ భయంకరంగా వుంది.

తుపాకులు బుజాన పెట్టుకుని ఇద్దరు వ్యక్తులు, గుసగుసా మాట్లాడుకుంటూ, ఆకొండ చరియవెంట పైకెక్కుతున్నారు. వెనక నడుస్తున్న మనిషి, ముందుమనిషిని ఎడనెడా ప్రశ్నిస్తున్నాడు.

"ఆవిడ మీ ప్రాంతానికి వచ్చియెన్నాళ్లయి వుంటుంది లంబాడీ?" —

"మూడుమాసాలుగావొచ్చిందిసావీ!"

"ఎర్రటి పొడుగాటి మనిషేనా?"

"అవునాయమ్మే సావీ!—కాలుబారు మడిసి—మీయంతెత్తునా వుంటది—పోలికనిశా, మీపోలికేనంటే !—"

"అవును నాకు మల్లేనే వుంటుంది—మేనరికంతే." ఇద్దరూ నిశ్శబ్దంగామరికొంత దూరం నడిచారు

లంబాడీ!—"

"హాఁ!—"

"ఇంకా ఎంతెత్తుకుందీ?—"

"అదిగో!...అదే ... పడమరేవుకొండ కొమ్ముని...నాయేలికిసూవాయ గా...ఆల్ల దట్టంగ ... సీకట్లో సెట్లు కదలాడతా వుండయ్...సూసినవ్?...అల్లది సిరిసింత మడగసావీ!...ఆమడగలోనే అగుహాం డాది—ఇంకెంతో దూరం లేదులే...దగ్గిర కొచ్చేసినమ్—"

"మీగూడెంలోనన్నా అట్టిపెట్టుకోక ఒక్కదాన్నే, దిక్కులేకుండా, ఈకొండ గుహలో ఎందుకట్టేపెట్టారులంబాడీ?—"

"కాలా సేతలా బడి బతిమిలాడినమ్ సావీ! ఆయమ్మ ససేవన్నది. 'బయమె య్యదా?' అంటే అంతబయమేసే నాయు సమ్మలు నవాబు రాచ్చసులొచ్చి పోరాడే దేందని' మొగోళ్లందర్నీ యాళాకోళం బట్టితే నోరుమూసుకు నూరుకున్నం."

ఇద్దరూ, చకచకా నడిచి, గుహదగ్గిరికి చేరుకున్నారు. గుహచుట్టూ చిరిచింతమాను దట్టంగా పెరిగి కోటగోడలా వుంది. చెట్ల లోనుంచి సన్నటిత్రోవగుండా, ఇద్దరూ లోపలికినడిచారు. చెట్లకీగుహకీ మధ్య కొద్దిగా ఆవరణవుంది.

గుహలోపల చిన్న కిరసనాయిలు బుడ్డి కొడిగట్టి ఎర్రగామండుతూంది. చీకట్లు దీపాన్ని మింగుతున్నయ్.

ఆవెలుగును ఆధారంచేసుకుని లోపలికి వెళ్లబోయారు. రామిరెడ్డి కాలికి ఏదో పాముపడగలా తగిలింది. వంగి పరీక్షగా చూశాడు- బూటుకాలు!

"ఇక్కడే పండుకుందిలంబాడీ!"

"బాగా అలిసిపోయివున్నట్టు ఒళ్లు తెలియకుండా నిద్రపోతూవుంది. పక్క వాడిమస్తులు-మిలటరీయూనిఫారంలోవుంది. కాలిబూట్లుకూడావిప్పకుండా, తలక్రింద మోచెయ్యి బెట్టుకుని అలానిద్రబోతుంది. ప్రక్కనేసన్నీ అమర్చినతుపాకీనుండుకంపు గొడుతోంది. బాడ్లో వున్న, కైజారుపిడి, చీకట్లో మిలమిలలాడుతోంది.

దండ చేతిక్రింద తుపాకి పోటీగా ఆనుకుని లంబాడీ దూరంగా పోయి నిల్చున్నాడు. రామిరెడ్డి నిద్రించుచున్న ఆవీర మూర్తి శిరస్సువేపుకు పోయి మోకాళ్ల మీద కూర్చున్నాడు. ఆ కొండరాళ్లమీది నుంచి ఆశిరస్సును తన తొడమీదికి తీసుకున్నాడు. చికాగ్గా రేగిపోయిన జుట్టు కొనగోట నిమురుతున్నాడు.

నుదురంతా, చిరుచెమట బోసివుంది— ఉత్తరీయంచెంగుతో నెమ్మదిగా అద్దాడు. రామి రెడ్డి కళ్ల వెంట దిగజారుతోన్న కన్నీరు, లంబాడీకి చీకట్లో కనిపించలేదు గాని, లోపల్నుంచి తెరలు తెరలుగాపొర్లుకొస్తున్న దుఃఖాన్ని మ్రింగుకుంటున్న ఎక్కిలిమాత్రం ఒకటి వినిపించింది.

"ఏడవమాకు బాబూ! ఆయమ్మని కుశంత నిద్రపోనియ్యి — యెన్నాళ్లయిందో కన్నుమూసి—"

చిక్కిపోయిన ఆమె చెక్కిళ్లుతరచేత్తో నిమురి చూసుకున్నాడు. వెచ్చగా నుసిలిపోతున్నయ్. ఆహస్తస్పర్శతో కాంచెంగా మెలుకువచ్చి, ఏదో సర్పం పడగవిప్పి నుసురు నాకుతోందను కొని ఒడుపేసి చివాల్న పట్టుకుంది. కంగారుగా లేచి నిల్చుంది—

ప్రక్కనే మిలిటరీ యూనిఫారంలో పురుష వ్యక్తి. బాడ్లోనుంచి కస్సున కైజారు దూసింది.

"కంగారు పడకుద్రా! నేనే!"— బాకెత్తిన ముంజేయి పట్టుకున్నాడు, రామిరెడ్డి.

గొంతు గుర్తుపట్టింది— "హాఁ!... మీరా...?"—

కొండంత యేడుపు ముంచుకొచ్చింది. కడుపు కోసుకు పోతున్నట్టు ఆవురుమని బిగ్గరగా యేడ్చేసి, కలవరంగా భర్తను కౌగిలించుకో బోయింది మళ్లీ, వెంటనే యేదోవాత తన్నట్టు చప్పున చేతులురెండూ ముఖంమీదికి ముడిచేసుకుని, ముఖం అరిచేతుల్లో క్రమ్ముకుని దూరంగాపోయి నిల్చుని వలవలా యేడిచేసింది.

అనునయించుతూ లేచివెళ్లి అప్యాయంగా ఆ లింగనంలోకి అలుముకుని డొక్కలోకి తీసుకోబోయాడు.

"వొద్దు తాకొద్దు...హాఁ...హాఁ దణ్ణం పెడతాను" అంటూ తప్పించుకు దూరంగా పోయి ఎక్కెక్కి యేడుస్తూనిల్చుంది.

"కుక్కముట్టుకున్న బొచ్చెని...అంటు కోబోకండి... నేనుచచ్చి పోయాననుకోండి ...తలెత్తుకు మీముఖంలోకి చూళ్లేను. ...నాగుండె కోసుకుపోతోంది వెళ్లిపో బావా!! ...నాఆశవదులుకో.. నేనుబ్రతకలేను."

"ఏమిటీపిచ్చి రుద్రా"—

"నేనాలోజే చచ్చిపోయాను. ఈశరీరం నేను కాదు ..నాపిశాచం...పిశాచమై తిరుగుతున్నాను. వాడి శిరస్సుగొట్టిమీపాదాల దగ్గిర పారేసి నీకచ్చతీరుస్తాను. అప్పుడు శాంతంగా ప్రాణాలు విడుస్తాను అందాకా ఈ భారతశ్మశానంలో ఇలానే, పిశాచంలా అంధకారంలోతిరుగుతూవుంటాను. నాబ్రతుకంతా ఇలా...ఇలా...కుమిలి తగలడి పోయింది...ఇంటికి వెళ్లండి... మీకునమస్కారం చేస్తాను. అంతామరిచిపోండి. మన కీజీవితంలోఇక —"గుండె తరుక్కుపోయి గద్గోలుగా యేడ్చింది.

"చిన్నీ?"—

"నాదేవుడున్నా దరించగలడని నాకు తెలుసు... నేనే బ్రతకలేను. ఆపిశాచం... ఆకుక్క... ఆపిశాచాలంటుకున్న ఈ కళ్లు బొచ్చెవాడు. నమిలివిడిచిన ఈపాడు కండలు...వాడు ఎంగిలిచేసిన ఈపాడు బుగ్గలు...నీకు...నీకు ఇంకా...కావాలావా?— ఛీఛీఛీ ...ఈ కుళ్లురూపం ...ఈ చండాలం - ఈ రోతకండలు... ఛీఛీ-ఛీ-ఛీఛీ..."

అంతా చీకటిగా వుంది — ఒక్కొక్క మాటేఅంటకచ్చగా అంటోందేవిటా అని దగ్గిర కెళ్ళిచూశాడు.

చేతిలోవున్న కైజారుతో కచ్చ కొద్దీ బుగ్గలు కండలు కండలుగా కోసేసుకుం టోంది ఒళ్లు తెలియని ఆవేశంతో.

"చిన్నీ! చిన్నీ! ఆ! ఆ!"—చప్పున పోయి కైజారు బలవంతంగా లాక్కున్నాడు.

కైజారు వదిలేసి గప్పున యెగిరొచ్చి తుపాకి అందుకుంది. త్రాచుపాములా చెట్లల్లోకి రివ్వున దూసుకు పోయింది.

ఇద్దరూ వెంటబడ్డారు. అందకుండా అంధకారంలోకి అదృశ్యమైపోయింది.

కంపనబడ్డ కాకుల్లా ఇద్దరూ చెట్లూ పుట్టలూ, గుట్టలూ, కొండ చరియలన్నీ పొదపొదా, గాలించి వెదుకుతున్నారు. ఎక్కడా ఆనవాలేనా దొరకలేదు.

లంబాడీ నిప్పుపుల్లగీసి చేతిలోవున్న కాగడా వెలిగించాడు. కాగడా, భగభగా, కొరివి దయ్యంలా జ్వాలగామండి అంధకార గర్భాన్నంతా నెత్తురు ముద్దలా ఎర్రబడేస్తోంది.

3

డేరాముందు నిల్చుని దూరదర్శినితో ఆ కొండవేపుచూస్తున్నాడు, మోతేమిం.

ఎర్రటిజ్వాలా రేఖ!!!

ఆ పాదమస్తకం కంపిల్లిపోయాడు. కంగారుగా అరిచాడు—

"జీ!!"—

డేరాలోతప్పతాగుతున్న యూరపియన్ సార్జెంటు మిస్టర్ ఉల్ఫ బయటకొచ్చాడు. (కూలిబుచ్చుకుని మనుషుల్ని కూనీచేసే ఈ బాపతు యూరోపియన్ పెద్దమనుష్యులు ఇంకాచాలా మంది వున్నారు నైజాంసైన్యంలో). మోతేమిం అతని చేతిలోవున్న బ్రాందిబాటిల్ తీసుకుని దూరదర్శని అతని చేతికిచ్చాడు.

వాడు దూరదర్శినిలోనుంచి చూచి 'వాట్'— అంటూ ఒకపెద్ద గొంతుపెట్టాడు. దాన్ని మోతేమిం మీదపా

తేసి, డేరాలోకి పరుగెత్తి రైఫిల్ తీసుకున్నాడు. రివ్వునపోయి గుర్రంమీద కురికి చెవులు గింగురెత్తిపోయేట్టు విజిలేశాడు.

గుర్రపుదళం కొండమలుపు తిరుగుతోంది. గుర్రాలడెక్కల చప్పుడుతో, చుట్టూవున్న పర్వతాలన్నీ మారుమ్రోగిపోతున్నయ్. తోకమట్టు తెగబట్టుకుని గుర్రాలు నాలుగుకాళ్లమీదా లేచి గాలిలోకి ఎగిరిపోతున్నయ్. కొండలోయలోనుంచి అశ్వికదళం అరణ్యంలోకి జలపాతంలా ప్రవహిస్తోంది.

వృద్ధసైనికుడు, రసూల్ తన గుర్రాన్ని మేనల్లుడి గుర్రానికిప్రక్కగాపోనిచ్చాడు. దానికళ్లాలు అందిపుచ్చుకుని బ్రుసత్రోవ తప్పించాడు.

“క్యాహై?”—

“ష్!”—

తక్కిన అశ్వికదళమంతా రెండు సెకండ్లలో రివ్వున ముందుకువెళ్ళిపోయింది. రసూల్ రెండుగుర్రాల్ని డొంకదింపి చింతల తోపులోకి నడిపించ్చాడు. కొంచెం దూరం చెట్లచాటుకు పోయి తరువాత ఆపి, క్రిందికిదిగాడు. మేనల్లుణ్ణికూడా దిగమని సంజ్ఞచేశాడు గుర్రాన్ని ప్రక్కనున్న చెట్టుకు కట్టేసి, ఒక పెద్ద రాతిబండమీదకుపోయి, “అల్లా” అంటూ తాపీగా చతికిలపడ్డాడు. కాసిం అదంతా యేమీ అర్థంకాక తికమకపడుతున్నాడు. ఇద్దరూ ఇలా, ఉర్దూలో సంభాషించుకున్నారు.—

“ఏమిటిమామా ?”—

“ఏమీలేదు లే...కూర్చో !”—

“వెళ్లొద్దూ?”

“హై! హై! హై!”—

“ఏవిఁటీ?”

“ఎక్కడికి?— —చావటానికా ? వాళ్ళంతా చాలరూ ?”

“చావటం ?”—

“రుద్ !”—

“హాఁ !”— కాసిం నిలువునా కంపిల్లిపోయాడు.

“హా !—బైటో—”

కాసిం పిల్లికూనలా పోయి మేనమామ ప్రక్కన కూర్చున్నాడు. ఆమాట వినగానే అతని కెందుకనో భయమేసింది. ఇదే మాట సైనికులంతా భయంభయంగా గుసగుసలాడుకోటం తను విన్నాడు. ఆ సంగతేమిటని యెవళ్ళనడిగినా, యేమీ లేదంటూ యెవళ్ళకువాళ్ళు సర్దుకున్నారుగాని తనకి తెలియనిచ్చారు కాదు. కాని ఆసంయుక్తాక్షరం వినిపించగానే, ఆక్యాంపులోవున్న ప్రతివాడూ హడిలిపోవటం మాత్రంఅతను గుర్తించాడు. వరంగల్ లో నుంచిఆదనంగా తెప్పించిన అశ్వికదళంలో తను అయిదారు రోజులక్రితమే ఇక్కడికొచ్చాడు. మేనమామ యీ ఫౌజులో వున్నాడు గదా అని తనూ అక్కడికి వేయించుకున్నాడు. ఇక్కడికొచ్చిన ఈ స్వల్పకాలంలోనే, ఇక్కడేమో, ఒక భయంకరమైన వాతావరణం సైన్యంమీద వ్యాపించివున్నట్టు అతనికి తోచింది. ఏక్షణానికాక్షణం ఏదో మృత్యుముఖంలో వున్నవాళ్ళలా, వాళ్ళంతా హడలుతున్నారు

"మావాఁ!"

"... .. ..."

"రుద్ర్ క్యాహై?"—

"మృత్యువు—తలకొవ్వి తాచుపాము జోలికి పోయాడు—ఇప్పుడు గడగడలాడి చస్తే ప్రయోజనమేమిటి?— వాడికి చావు యెలాగో స్థిరం"

"తాచుపామెవరు మావా?"

"రుద్ర్"

"రుద్ర్ క్యాహై?—

"చెప్తా...ఇలాకూర్చో— మావూరు దేశముఖ్ ఆ పశువు నాగిరెడ్డి తెలుసా?"

"తెలియకేం? మన క్యాంపులోనే వున్నాడుగా?"

"వాడు వట్టి లుచ్ఛా! నా మూడెకరాల భూమీ కాజేశాడు"

"నీభూమి వాడెలా కాజేశాడు?

"మా అమ్మ పెళ్ళికి మా అయ్య వాడిదగ్గిర ఒక వంద రూపాయలు అప్పుతెచ్చాడు. ఎన్నివందల రూపాయలు జమవేసినా, ఇక ఆ అప్పు తీరలేదు. డబ్బు తీసుకోవడమే తప్ప జమ వేసుకునేవాడుగాదు. జమలన్నీ వల్లకాడైపోయి అప్పుమాత్రం తిరుగుకడ్డీలతో పదిహేనువందలు తేల్చాడు"

"అరే అల్లా! — దావాయెందుకేశావు గాదూ?"—

"హాహాహా!...వాడిమీద దావా వేస్తే వాడే విచారించుతాడు.— అందాకా యెందుకు చివరి రోజుల్లో కట్టిన డబ్బుకు రసీదిమ్మన్నాననేగా సొంత నాగళ్లు పంపించి నా భూమి దున్నించాడూ."

"ముస్లిం రాజ్యంలో ఈ కాఫిర్ గాడి జులుమేమిటి మావా?"

"ఈపిచ్చేమన్ని నెత్తిణుస్తోంది. ఈ అవకాశం చూసుకునే ఈ నైజాం నవాబూ ఈ జాగిర్దారులూ, ఈ దేశముఖులు, వీళ్లంతా కలిసి మన నెత్తురు తాగుతున్నారు. లేకపోతే వీళ్ళ సంగతి యెప్పుడో కనుక్కో వలసింది."

"ముసల్మాన్ నవాబుని అగౌరవంగా మాట్లాడుతున్నావ్.....నాకేమీ బాగు లేదు మావాఁ!"—

"నీకింకా కుర్రతనం—అర్థంకాలేదులే. వరంగల్ క్యాంపులో, నవాబు యేజెంట్లు ఆ ఇత్తిహాదుల్ వాళ్లు ఈ పిచ్చంతా నీకు నూరిపోసుంటారు.

"మావాఁ!!"—

"అరవకు— సంగతంతా విను— నీబుర్ర తిరుగుతుంది. మావూళ్లో ఫరీద్ అని ఒకతనున్నాడు; మనవాడే; చాలా బీదవాడు. అతనికొక కూతురుంది— ఇమాంబీ. వయసొచ్చిన పిల్ల. దానిమీద కన్నేశాడు దేశముఖ్. ఏదో వంకబెట్టి దాన్ని దేవిడికి పిలిపించాలని చూశాడు. వాడిసంగతంతా తెలుసుగా— ఆపిల్ల వెళ్ళలేదు. ఎత్తుకురమ్మని వాళ్లింటిమీదికి గూండాల్ని పంపించాడు. వాళ్లు కత్తులూ కర్రలూ పుచ్చుకుని ఫరీద్ కొంపమీదబడి జాతర చేస్తున్నారు.

"మావూళ్లో రామిరెడ్డిగారని కాస్త చదువుకున్న పెద్దమనిషి ఒకాయనున్నారు. ఆయన, ఈ జులుమంతా చూసి ఊళ్లోకలు గుర్నిపోసు చేసి— "చూస్తూ ఊరుకుంటారేం? ఇవ్వాళ ఆతనిపిల్లమీద యెగబడ్డారు;

రేపు మనపిల్లమీద యెగబడతారు; యెల్లకాలం ఈ అన్యాయాలు ఇలా జరుగుతూ వుండాలిసిందేనా ?"—అన్నారు.

ఊరంతా కలిసి, ఆ వెధవల్ని పట్టుకుని, మెత్తగా నలగ్గొట్టారు. దేవిడీవగ్గిరికిపోయి ఇలాంటి పాడుపనులు చేస్తే యిక మర్యాద దక్కదని దేశముఖ్‌తో చెప్పారు.

వాడాపళంగా యేంజేశాడో తెలుసా? వరంగల్ పోయి ఈ మోతేమీంతో ఆలోచించి, కొంతలంచం పారేసి, వీణ్ణీ, కొంత మంది సిపాయిల్నీ తీసుకొచ్చి ఊరుముట్టడించాడు. ఇళ్లన్నీ లూటీజేశారు. ఇల్లువరసని ఆడవాళ్లందర్నీ చెరిచారు. నీచెల్లెల్ని కూడా చెరిచారు— వింటున్నావా ?— నీ చెల్లెల్ని కూడా చెరిచారు"

"హా! నాకు కబురన్నా చేశలేదేం మామా ?"—

"హుఁ!— ఏమని కబురు చెయ్యమన్నావ్ ? అవమానంతో, గుండెలుచీరుకని మేంచచ్చింది చాలదూ ? పైగా మీకూడా యీసంగతి కబురేం చెయ్యమన్నావ్ ?"

"అదీ, పసిసన్నాసి; ఈ అవమానంతో అది కుమిలి కుసిల్లి పోతోంది. పిల్లడు యెంత అనునయించి ఓదార్చినా అదివాణ్ణి చేరా చెంతలా జేరనివ్వటంలేదు. వాడి ముఖంలోకి చూడాలంటే దొంగై మూల మూలలకి క్కి అభిమానంతో అటుమట్టించి యేడుస్తోంది. దానివొంటిమీద దానికే అసహ్యం పుట్టుకొచ్చింది. నూతికీ గోతికీ పరుగెత్తుతుంటే మీ అత్త కాపలాగాయలేక చస్తోంది"

"బావెక్కడ మామా?"—

"మావూరంతా యెక్కడున్నారూ— వాడూ అక్కడేఉన్నాడు"

"అదేమిఁటే?"

"ఆ దాడిలో వూరంతా తగలేశారుగా! వూళ్లోవున్నవాళ్ళంతా అడవిలోకి పారిపోయారు. రామిరెడ్డిగారి నాయకత్వం క్రింద కత్తిగట్టి, యీ దేశముఖ్‌నీ యీ మోతేమీంని, ముక్కలుముక్కలుగా నరికి చిత్రవధ చెయ్యటానికి సిద్ధంగావున్నారు. ఇవ్వాళో రేపో జరుగుతుంది."

"మరింతకీ, రుద్రెవరు మామాఁ ?"

"రామిరెడ్డిగారి భార్య; ఆ తల్లిని యీ మోతేమీం బలవంతాన మానభంగం చేశాడు. కొంతకాలం, ఆతల్లి యేమై పోయిందో కూడా యెవ్వరికీ తెలియదు. ఇపుడీ అరణ్యమంతా ఆ పేరే మారుమ్రోగుతోంది. ఈ అరణ్యంలోవున్న లంబాడీ గూడేలన్నీ ఆ తల్లిని ఒక దేవతగా కొలుస్తున్నారుట. ఆవిడకోసం, పాపం రామిరెడ్డిగారు, అహోరాత్రులూ, వెతుకుతున్నారు. ఇద్దరూ కలుసుకోగలిగితే యెంతైనా బాగుండును."

"మరి మీ వూరివాళ్ళంతా కత్తిగట్టి వీళ్ళని నాశనంచెయ్యాలని చూస్తుంటే నువ్వింకా యీ సైన్యంలోనే యెందుకున్నావు మామాఁ ?"

"తుపాకులు కాజెయ్యటానికి"— కాసింకి మతిపోయినట్టుయింది. క్రాఫింగు జుట్టులోకి వ్రేళ్లు పోనిచ్చి విచ్చలదీసుకుంటూ అయోమయంగా కూర్చున్నాడు.

రసూల్ తనగుర్రాన్ని కళ్లాలుబుచ్చుకుని మేనల్లుడి దగ్గరకి తీసుకొచ్చి నిల్చోబెట్టాడు.

"ఇలారా! ఈ కట్ట చూశావా?"— గుర్రంమీద, రికాబుల ప్రక్కగా వ్రేలాడుతున్న ఓకట్ట చూపించాడు— "అందులో ఒక అరడజను తుపాకులున్నయ్. వీట్ని మనవాళ్లకందజేస్తాను. నువ్విక్కడే వుండు."

"అలాగైతే మన రెండు తుపాకులూ కూడా తీసుకుపో మావాఁ?"

"అలా కాదు; మనతుపాకులు మనదగ్గిరే వుండాలి. మనచేతిలో తుపాకు లేపోయేయంటే మనమే కాజేస్తున్నామని అనుమానపడతారు."

"మళ్లా యింకా మనం సైన్యంలోకి వెడదామంటావా? పోనీ ఇక మనవాళ్ల దగ్గిరికి వెళ్లిపోతేనేం?"—

"మళ్ళా సైన్యంలోకి వెళ్ళకపోతే తుపాకు లెట్టావస్తై?— తెలివితక్కువగా మాట్లాడతావేం?— నీ సంచిలో వున్న తోటాలుకూడా యిలా నా సంచిలో పొయ్యి. రేపట్నుంచీ మరికొన్ని తీసుకుంటూ వుండు. చేతికందిన తుపాకీల్లా కొట్టేసి, నదివొడ్డునున్న గంగరావిచెట్టుందే దాని మొదట్లో ఇసకలో పాతేస్తూవుండు. అవకాశం దొరికినప్పుడు పెల్లగించుకుపోయి మనవాళ్ళ కిచ్చేస్తూ వుంటాను— నువ్విక్కడే వుండు. నేనరగంటలో తిరిగి వచ్చేస్తాను."

"నేనుకూడా వస్తేనేం మావాఁ!... చెల్లిని చూస్తాను"—

"వీల్లేదు— నీమీద నాకింకా నమ్మకం కలగాలి"—

"నా చెల్లెల్ని చెరిచిన వెధవల కోసం మనవాళ్ళని దగాచేస్తానా మావాఁ?"

"నేను తొందరపడను— నేను కొంత అవకాశం తీసుకుంటే ఇందులో నాకొచ్చే నష్టమేవిఁటీ?"—

కసూల్ గుర్రాన్నెక్కి పొదలగుండా అరణ్యంలోకి చొచ్చుకుపోయాడు.

కాసిం ఒక చెట్టు క్రీనీడకు గుర్రాన్ని తొర్చి చెట్టు మొదటికి కట్టేశాడు. తను మరో పెద్దబండచాటుకుపోయి దానికానుకు కూర్చుని మేనమామ వెళ్ళిన త్రోవ వెంటే ఆశ్చర్యంగా అరణ్యంలోకి చూస్తున్నాడు.

దూరాన నట్టడవిలోవున్న ఆ కొండ చుట్టూ తుపాకికాల్పులు ఆకాశం మీద కొరడా దెబ్బలు చరిచినట్టు భీభత్సంగా ధ్వనిస్తున్నయ్.

మా క్షేమీం క్యాంపులో, డేరాలచుట్టూ వున్న నెగళ్లన్నీ, పండిపండి జ్వాలలారి బూడిదముఖాలువేసి, ఆ లోయంతా చీకటిబడిపోయింది.

ఉల్ఫ వెంటవెళ్లిన సైన్యం వెళ్లగా, అక్కడ మిగిలిన వాళ్లందరూ, మృత్యుముఖంలో వున్నట్టు గుండెలు పీచుపీచుమంటూవున్నా గాఢనిద్ర జోగుతున్నారు. ఒకడూ అరా, అక్కడక్కడ బీడీను కట్టించి ఒకదమ్ములాగి నలిపి రాళ్లలో పారేసి మళ్లా గొంగడి ముసుగుబెట్టుకు పడుంటున్నాడు.

వెంతేమీం, ఏమీ తోచక, డేరాలోనుంచి బయటికీ బయటినుంచి డేరాలోకి రుబ్బుడు పొత్రంలా తిరుగుతున్నాడు.

తెల్లవారుఝాము కావొచ్చింది—

దూరాన కొండదగ్గర కాల్పులు మరింత ఉధృతంగా వినిపిస్తున్నాయి.

మోతేమీం, ఆలోచిస్తూ డేరాలోకి వెళ్ళాడు. నౌకరు లేచినుంచుని, 'హుజూర్' అని పలకరించాడు. మోతేమీం బల్లమీద వున్న గ్లాసు చేత్తో తీసుకున్నాడు. ప్రక్కనున్న బాటిలుతీసి నౌకరు గ్లాసునింపాడు.

గటగటా త్రాగేసి, సిగరెట్టు ముట్టించాడు. నిస్పృహగా కుర్చీలో చతికిలబడి మథన పడుతున్నాడు.

ఉన్నట్టుండి, అకస్మాత్తుగా, డేరాల మధ్య, "ధన్, ధన్" మని, రెండు తుపాకి దెబ్బలు వినిపించాయి.

"రుద్ర్!!" — సింహాన్ని చూసి హడలిపోయిన ఏనుగు, తొండం పైకెత్తి గీపెట్టినట్టు, ఒక సైనికుడు ఆకాశం అదిరిపోయేట్టు అరిచేశాడు.

మోతేమీం కుర్చీలోనుంచి కంగారుగా లేచాడు.

శిబిరాలచుట్టూ పడుకున్న సైన్యం, కలత నిద్రలో లేచి కల్లోలమైపోయింది. ఆ చీకట్లో ఏందేవిటైంది తెలియక కంగారుకొద్దీ 'ధనాధనా' ఒకళ్ళనొకళ్ళు తమలోతామే చికాగ్గా కాల్చుకుని సుడిపాలు బడి చస్తున్నారు.

మోతేమీం, బల్లమీదవున్న బ్రెన్‌గన్ తీసుకుని ముందుకు అడుగువేశాడు.

డేరా వెనకభాగం బర్రున చీరుకుపోయింది.

వెనక్కి తిరిగి చూసేలోగా అతని తల నేలమీద దొర్లిపోయింది.

నేలమీదపడి, గిలగిలా తన్నుకుంటున్న ఆ మొండెం గుండెలమీద కూర్చొని, కైజారుతో వాలికలు వాలికలుగా చీరుతోంది — రుద్ర. వాని రక్తాన్ని ఒంటినిండా, ముఖంనిండా ఒళ్ళు తెలియని ఆవేశంతో చికాగ్గా పులిమేసుకుంది. వాడితల చేత్తో పట్టుకుని ఆకాశంలోకెత్తి వేళ్ళలోకి చూసి, కచ్చకొద్దీ పకపకా నవ్వి భయంకరంగా వికటాట్టహాసం చేసింది.

నెత్తురోడిపోతున్న ఏటాకత్తి కుడిచేత్తోనూ, వాడితల యెడం చేత్తోనూ పట్టుకుని బయటికి పరుగెత్తింది. శిబిరం ముందున్న, అగ్నిసెగడలో సిపాయిలతలలు గుట్టలు పడుతున్నాయి.

ఈ భీభత్సమంతా చూసి, గుండెలు కడ చెట్టిపోయిన నౌకరు బల్లక్రింద దూరేసినాడు, బల్లక్రిందే కిక్కురుమనకుండా చచ్చిన శవంలా బిగుసుకుపోయాడు.

దూరాన నట్టడవిలో, కొండదగ్గర రణరంగం కొండదగ్గిరే సాగుతోంది. జ్వాలాతోరణాలుగా కాగడాలు వెలిగించుకుని, మరోపెద్ద ప్రజాసైన్యం, నఖముఖాలా డేరాల్ని ముట్టడించి భీభత్సంగా సంకుల సమరంచేస్తున్నది.

చచ్చిన నైజాం నాజీసైన్యం చచ్చారు. మిగిలినవాళ్లు ప్రాణాలుదక్కించుకుని పరారీ అవుతున్నారు.

గండ్రగొడ్డలి బుజాన పెట్టుకుని రామిరెడ్డి మోతేమీం డేరాలోకి పరుగెత్తుకొచ్చాడు. డేరాఅంతా కలియవెదికాడు— ఎవ్వరూ కనుపించలేదు.

తరువాయి 46-వ పేజీలో